సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

మంగళవారం 23 సెప్టెంబర్ 2025 పేజీలు 07

ప్రజావాణిలో 82 దరఖాస్తులు

ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్

ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జిదారులు వారి సమస్యల పరిష్కారానికి అదనపు కలెక్టర్ శ్యామలాదేవికి అర్జీలను

సమర్పించారు.ఈ సందర్భంగా ఆయా వివిధ శాఖలకు సంబంధించిన అర్జీలను అధికారులకు అందిస్తూ తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా 82 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ గ్రీవెన్స్‌లో ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను
త్వరితగతిన పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్యతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన తనకు గ్రామ శివారులో గల భూమి ఆస్తులు ఉన్న వారి పేర్లు తొలగించి అసలు పట్టాదారులు అయినా తమ పేరిట పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఎ.ఐ.ఎస్.బి. విద్యార్థి సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో లక్షెట్టిపేట బి.సి.వసతి గృహం, బెల్లంపల్లి ఎస్.సి.వసతి గృహాల విద్యార్థుల సంక్షేమంలో నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. చెన్నూర్ పట్టణానికి చెందిన కౌట్ల సతీష్ చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని తన ఇంటికి ఇంటి పన్ను అధికంగా వస్తుందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

మిగితా 2లో

ఈవీఎంల గోదాంను పరిశీలించిన
జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్,సెప్టెంబర్22,సూర్య మేజర్ న్యూస్ :

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎంల గోదాంను పరిశీలించారు. గోదాంలో భద్రపరచిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను తనిఖీ చేసి సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతానికి ఎలాంటి లోటు ఉండకూడదని స్పష్టం చేశారు. గోదాంలో భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. 24 గంటల సెక్యూరిటీ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, అగ్ని మాపక పరికరాలు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచాలని సూచించారు. పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. పారదర్శకమైన ఎన్నికల కోసం అన్ని చర్యలు కచ్చితంగా అమలు చేయాలనీ కలెక్టర్ స్పష్టం

చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సర్వరాజ్, సిబ్బంది రాజశ్రీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీతాల కోసం నిరసన

2 లో

గంజాయి సాగు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు
- 23 గంజాయి మొక్కలు స్వాధీనం- ముగ్గురిపై కేసు నమోదు, అరెస్టు, రిమాండ్- ఇచ్ఛోద పోలీస్ సి ఐ బండారి రాజు

ఇచ్ఛోద సూర్య మేజర్ న్యూస్: జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు

అహర్నిశలు కృషి చేస్తున్నామని ఇచ్ఛోద పోలీస్ సిఐ బండారి రాజు తెలిపాడు.అందులో భాగంగానే గత రెండు రోజుల్లో గుడిహత్నూర్ , సిరికొండ ప్రాంతాలలో పంట చేలలో గంజాయి మొక్కలు పండిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించడం జరిగిందని ఆయన తెలియజేశారు.గంజాయి యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని,దేశ భవితవ్యం డ్రగ్స్ గంజాయి వల్ల చెడిపోతాయని గంజాయికి దూరంగా ఉండాలని సూచించారు.గంజాయి పండించిన వారిపై చట్ట ప్రకారం పోలీసు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గంజాయి పండించిన వారిపై ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. గంజాయి పండించడం,వ్యాపారం చేయడం,సేవించడం,రవాణా చేయడం చట్ట విరుద్ధం, ఉల్లంఘించిన వారిపై పోలీసు చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడిహత్నూర్‌కు చెందిన తండ్రి కొడుకులు జయభాయ్ పరమేశ్వర్, జయబాయ్ అంకుశ్ పై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి పది గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు.. అదేవిధంగా సిరికొండ మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన సదం సోనేరావు వద్ద పద మూడు గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకొని సిరికొండ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగింది అని తెలిపారు. గంజాయిని జిల్లాలో కనుమరుగు చేసే విధంగా జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ ఎస్సై ఎల్ శ్రీకాంత్, సిరికొండ ఎస్సై పూజ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్

ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దహేగాం మండలం చౌకా గ్రామస్తులు తమ గ్రామానికి చౌక ధరల దుకాణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామ పరిధిలోని భీమన్నగూడ గ్రామానికి చెందిన కోలాం గిరిజనులు తమ గ్రామానికి బి. టి. రోడ్డు నిర్మాణం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

(మిగితా...2లో)

భూసేకరణ, నష్ట పరిహారం చెల్లింపు
ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

- గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా భూసేకరణ, నష్ట పరిహారం చెల్లింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి - జాతీయ రహదారుల సంస్థ, రాష్ట్ర అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి - భూసేకరణ ప్రక్రియలు కలెక్టర్లు నేరుగా రైతులతో చర్చించాలి - రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

2లో

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

కన్నేపల్లి మండలం కొత్తపల్లి గ్రామస్తులు తమ గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన మహమ్మద్ రసూల్ బి తన భర్త మరణించారని, తన పిల్లలు తన పోషణ చూసుకోవడం లేదని, ఈ విషయమై తనకు న్యాయం చేసి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం ఇంధనపల్లి గ్రామానికి చెందిన పెంద్రం యశ్వంత్ రావు తాను దివ్యాంగుడను అని, గత 10 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నానని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం బుద్దిపల్లి గ్రామానికి చెందిన ఐరగడ్డ దేవమ్మ తాను గతంలో కొనుగోలు చేసిన భూమిని తన పేరిట మార్చి పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం గోపాల్ నాగారం గ్రామానికి చెందిన గాజుల తిరుపతి, గాజుల వెంకటేశం, గాజుల రవి తమ తండ్రి పేరిట తాండూర్ గ్రామ శివారులో గల భూమి రెవెన్యూ రికార్డులలో ఇతరుల పేరుట చూపుతోందని, ఈ పొరపాటున సవరించి తమ పేరిట మార్చాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బూదకలాన్ గ్రామానికి చెందిన రైతులు తమ చేనులోనికి వెళ్లడానికి దారి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం

చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జీతాల కోసం నిరసన

ఉట్నూర్,సెప్టెంబర్22, సూర్య మేజర్ న్యూస్ :

తెలంగాణ మెడికల్ &హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ ట్రెడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంకంటి సుభాష్ ఆధ్వర్యంలో ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ మరియు పారిశుధ్యం కార్మికులు కలసి ఆసుపత్రి ముందు 4 నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సుభాష్ బొంకంటి మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన ప్రభుత్వ అధికారులకు నాలుగు నెలల పెండింగ్ జీతాలు విడుదల తేదీ 13/9 వరకు చెల్లించకుంటే 16వ తేదీన మహా ధర్నా చేస్తామని వినతి పత్రం సమర్పించిన స్పందించ లేదు అందుకే ఈ నెల 16 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు మహా ధర్నా హైదరాబాద్ లో నిర్వహించడం జరిగింది.అదే రోజు ఉన్నత అధికారులు కేవలం రెండు, మూడు రోజుల్లోనే పెండింగ్ జీతాలు విడుదల చేస్తామని హామీ ఇచ్చి వారం రోజులు అయిన విడుదల చేయలేదు .కావున ఈ రోజు ప్రభుత్వం & అధికారులకు తెలియానలే నిరసన కార్యక్రమాలు చేయడమైనది. రెండు రోజుల్లో ఇవ్వకుంటే భవిష్యత్ కార్యాచరణ రూపొందించి ఉద్యమం తీవ్ర స్థాయిలో చేస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ పాటల సి డి ఆవిష్కరించిన ఎమ్మెల్యే

జన్నారం,సూర్య మేజర్ న్యూస్ : జన్నారం మండలం కలమడుగులోని వివేకానంద పాఠశాలకు చెందిన యాజమాన్యం చిత్రీకరించిన బంగారం బతుకమ్మ పాటల సీడిని సోమవారం ఉట్నూర్ లోని క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. తెలంగాణ బతుకమ్మ పాటలను సంప్రదాయ రీతిలో ఆడపడుచులు పాడుకునే పాటల సీడీలు చిత్రీకరించడం అభినందనీయమని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. ముందుగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పాఠశాల యాజమాన్యంను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సతీష్ గౌడ్, ఇన్చార్జి తిరుపతి గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్

మొదటి పేజీ తరువాయి...

ఆసిఫాబాద్ మండలం దస్నాపూర్ కు చెందిన ఆవిడపు శ్రీకర్ తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన తురం రమేష్ తమ భూమిని అక్రమంగా చేసుకున్న పట్టాను రద్దు చేసి తమ పేరిట పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం గూడ మామడ గ్రామానికి చెందిన మెస్రం యశోద తాను జి.ఎన్.ఎం. వృతి విద్య కోర్సు పూర్తి చేశానని, ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కౌటాల మండలం గురుడుపేట గ్రామానికి చెందిన మార్కొండ నారాయణ తమ ఇంటికి గృహ జ్యోతి పథకం వర్తింపచేయాలని కోరుతూ దరఖాస్తు

అందజేశారు. కెరమెరి మండలం శివదాస్ నగర్ కు చెందిన బానోత్ దర్గు తాను దివ్యాంగుడను అయినందున ట్రై సైకిల్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కౌటాల మండల కేంద్రానికి చెందిన దుప్ప మల్లయ్య తాను వారసంతలు మరుగుదొడ్డి నిర్మించానని, నిర్మాణ బిల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ, నష్ట పరిహారం చెల్లింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

- గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా భూసేకరణ, నష్ట పరిహారం చెల్లింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి- జాతీయ రహదారుల సంస్థ, రాష్ట్ర అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి- భూసేకరణ ప్రక్రియలు కలెక్టర్లు నేరుగా రైతులతో చర్చించాలి- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :

జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా భూసేకరణ, నష్ట పరిహారం చెల్లింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జాతీయ రహదారులు, అటవీ, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు, అదనపు కలెక్టర్లతో హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, హైదరాబాద్ – విజయవాడ 6 వరుసల జాతీయ రహదారి- 65 రోడ్డు పనులు, హైదరాబాద్ నుండి అమరావతి, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్, హైదరాబాద్ – శ్రీశైలం 4 వరుసల జాతీయ రహదారి 765 రోడ్డు పనులు, జాతీయ రహదారి 163 మన్నెగూడ సెక్షన్ 4 వరుసల రోడ్డు, హైదరాబాద్ – మంచిర్యాల 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడార్ పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపడుతున్న జాతీయ రహదారులు, గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా భూసేకరణ, నష్ట పరిహారం చెల్లింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జాతీయ రహదారుల సంస్థ, రాష్ట్ర అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు

చేసిన జాతీయ రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తూ భూసేకరణ పూర్తి చేయాలని తెలిపారు. జాతీయ రహదారి 163జి పరిధిలో పెండింగ్ లో ఉన్న 130 హెక్టార్ల భూ బదలాయింపు ప్రక్రియ ప్రాధాన్యత క్రమంలో వేగవంతం చేయాలని, రహదారి పరిధిలో ఉన్న జిల్లాల కలెక్టర్లు ప్రత్యేకంగా ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. భూసేకరణ ప్రక్రియలు కలెక్టర్లు నేరుగా రైతులతో చర్చించాలని, వారికి జాతీయ రహదారుల సంస్థ ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. రహదారుల నిర్మాణాలలో అవసరమైన అటవీ శాఖ అనుమతులు, కోర్టు కేసులను త్వరగా పరిష్కరించి సంబంధిత యజమానులకు నష్టపరిహారం అందించాలని తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణంలో భూసేకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత రహదారులు రవాణా– జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ద్వారా రాష్ట్రపతి పేరిట ముటేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అటవీ



శాఖలోని వన్యప్రాణి సంరక్షణ పరిధిలోని రాని భూములకు సంబంధించి అనుమతులను త్వరగా మంజూరు చేసేలా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇట్టి భూములకు బదులుగా అటవీ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి పరిధిలో 3వ విడత ఆర్బిట్రేషన్ కొరకు దాఖలు చేసిన 114 కేసులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారి 63 కు సంబంధించి జిల్లాకు చెందిన 17 గ్రామాలలో కోర్టు స్టే కలిగిన గ్రామాలను మినహాయించి మిగిలిన గ్రామాలలో అవార్డు జారీ చేయడం జరిగిందని, అక్టోబర్ 30వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ నుండి ఇంద్రవెల్లి వరకు పాదయాత్ర అనుమతి కోసం పోలీస్ స్టేషన్లో వినతిపత్రం

సిరికొండ సెప్టెంబర్ 21 సూర్య మేజర్ న్యూస్

ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసం సిరికొండ మండలం నుంచి ఇంద్రవెల్లి మార్కెట్ యార్డ్ వరకు ఈనెల 24న బుధవారం పాదయాత్ర నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సిరికొండ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐకి వినతిపత్రం సమర్పించి అనుమతి కోరారు. పాదయాత్రలో ఆదివాసి 9 తెగల ప్రజలు, స్థానిక ఆదివాసి సంఘాలు, యువత, విద్యార్థులు, ఉద్యోగస్తులు పాల్గొని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే డిమాండ్ ను విజయవంతం చేయడానికి సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమంలో గోండ్వాన పంచాయితీ రాయి సెంటర్ రిమ్మ సార్ మేడి తోడసు అమృత్ రావ్, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కుమ్ర యదోరావ్, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడప నాగేష్, కన్నాపూర్ మాజీ సర్పంచ్ కుమ్ర రఘురాం, రిమ్మ మాజీ సర్పంచ్ పెందూర్ అనిల్ కుమార్, ఆదివాసి విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు పెందూర్ మహేందర్, మాజీ ఎంపిటిసి మేస్రం దేవురావ్, సిడం నాగోరావ్, మేస్రం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన చందనను సత్కరించిన జాన్సన్ నాయక్

ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ : ఇటీవల వెలువడిన నీట్ ఫలితాలలో పెంబి మండలానికి చెందిన విద్యార్థిని మంచి ర్యాంక్ సాధించి ఎంబీబీఎస్ సీటు సాధించడం జరిగింది . ఈ సందర్భంగా పెంబి తాండ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ కున్సోత్ కరుణ విలాస్ కుమార్ కుమార్తె కున్సోత్ చందన ఇటీవలే వెలువడిన ఫలితాలలో ఎంబీబీఎస్ సీట్ సాధించడం గర్వకారణమని పేర్కొంటూ, ఆమెకు చిరు కనుక అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ . అనంతరం జాన్సన్ నాయక్ మాట్లాడుతూ బంజారా బిడ్డ చందన కష్టపడి ఎంబీబీఎస్ లో సీటు సాధించడం గర్వకారణమని, గ్రామీణ ప్రాంతాల పిల్లలు కష్టపడి ఉన్నత విద్యలో విజయాలు సాధించడం సమాజానికి స్ఫూర్తిదాయకం అన్నారు. ఇలాంటి ప్రతిభావంతుల విజయాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకం అవుతాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

బయో వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి .. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల,సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :

జిల్లాలో బయో వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో బయో వ్యర్థాల నిర్వహణపై మున్సిపల్ కమీషనర్లు, మున్సిపల్ ఇంజనీర్లు, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు, డెంటల్ అసోసియేషన్ ప్రతినిధులు, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది, వెంకటరమణ ఇన్సినరేటర్స్ ప్రతినిధులు, జిల్లా ఆసుపత్రి అధికారులు, తానా, తెలంగాణ వైద్య విధాన పరిషత్ అధికారులతో జిల్లా స్థాయి పర్యవేక్షక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బయో వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లు, డెంటల్ క్లినిక్‌లు బయో మెడికల్ వ్యర్థాలను వేరు చేయుట కొరకు నమోదు చేసుకొని ఉండాలని,నమోదు చేసుకోని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బయో మెడికల్

వ్యర్థాలను వేరు చేయుటకు 3 రంగులతో బకెట్లను ఏర్పాటు చేయాలని,పసుపు రంగు బకెట్‌లో మానవ అవశేష వ్యర్థాలు,ఆపరేషన్ జరిగినప్పుడు తీసివేసిన భాగాలు, చీము, గడ్డలు, అంటువ్యాధులకు కారణమయ్యే వ్యర్థాలు,కాలం చెల్లిన మందులు,బ్లడ్ బ్యాగ్లు,ల్యాబ్ కల్చర్, స్పెసిమిన్స్ వేయాలని,ఎరుపు రంగు బకెట్‌లో ఐ.వి. సెట్స్, బాటిళ్ళు, సిరంజ్లు,చేతి తొడుగులు,ప్లాస్టిక్ వ్యర్థాలను వేయాలని,నీలం రంగు బకెట్‌లో వాడిన మెడిసిన్ వాయిల్స్, సూదులు, బ్లేడ్లు, లాన్సెట్స్ వేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులలో బయో మెడికల్ వ్యర్థాల నియమాలను పాటించాలని, బయో మెడికల్ వ్యవస్థను వెంకటరమణ ఇన్సినరేటర్స్‌కు అప్పగించాలని,అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు బయో మెడికల్ వ్యర్థాలను వేరు చేయుట కొరకు వెంకటరమణ ఇన్సినరేటర్స్,నిజామాబాద్ కాలుష్య నియంత్రణ మండలితో సమన్వయం చేసుకోవాలని,లేనిచో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రైవేట్ ఆసుపత్రుల ద్వారా ఎలాంటి వ్యర్థాలను బయట పడవేయకుండా పర్యవేక్షించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారి వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు నివేదించాలని తెలిపారు.అనంతరం కార్యక్రమ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా.కృపాబాయి, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, నిజామాబాద్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ సమన్వయకర్త రంజిత్ కుమార్,వెంకటరమణ ఇన్సినరేటర్స్ –కరీంనగర్ సమన్వయకర్త తిరుపతి, ఐ. ఎం. ఎ. వైద్యులు డా.సాల్మన్ రాజు, డా.రవిప్రసాద్, డా. శ్రీధర్, మున్సిపల్ కమీషనర్లు,

ఎస్.ఓ. కాంతారావు,మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సిఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్

జాతీయ రహదారులు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా యొక్క పెండింగ్ ప్రాజెక్ట్‌ల పై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఆన్ని జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా అటవీ శాఖ అధికారితో కలిసి కలెక్టరేట్

వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు.జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం,విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డా.బిఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు.రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని, భూ సేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

హిందీ భాషా సేవా సమితి

నూతన కార్యవర్గాన్ని సన్మానించిన ప్రముఖులు.

ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్

జాతీయ భాష హిందీ ప్రచార, ప్రసారాలకై ఏర్పడ్డ హిందీ భాషా సేవా సమితి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఈ నెల 16న జిల్లా పరిషత్ సమావేశ మందిరం ఆదిలాబాద్‌లో ఎన్నికలు జరగగా సుకుమార్ పెట్కులే జిల్లా అధ్యక్షునిగా ,దత్తాత్రేయ ద్రోణాలే జిల్లా ప్రధాన కార్యదర్శిగా,జిల్లా ఉపాధ్యక్షులుగా అత్తం పవార్, జావేద్ అలీ ,జిల్లా కోశాధికారిగా చంద్రశేఖర్ అంబేకర్ లు ఎన్నిక కాగా మిగతా 21 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ కమిటీలో సాహిత్య,సామాజిక,రాజకీయ,పత్రిక,వ్యాపార రంగాల్లో పనిచేస్తున్న ప్రముఖులను కూడా చేర్చారు . అందులో మాజీ మంత్రి జోగు రామన్న ను సమితి గౌరవాధ్యక్షునిగా, రాజ్యసభ మాజీ హిందీ సలహా సంఘం సభ్యురాలు చిట్యాల సుహాసిని రెడ్డి,బోత్ మాజీ శాసనసభ్యులు రాథోడ్ బాపూ రావు, ప్రముఖ వ్యాపారవేత్త బజరంగ్లాల్ అగర్వాల్, సామాజికవేత్త డాక్టర్ ప్రఫుల్ వజే, ప్రముఖ సాహితీవేత్త మధుభావల్కర్ , ప్రముఖ పాత్రికేయులు హిందీ డైలీ సంపాదకులు సందేశ్ భరద్వాజ్‌లను చీఫ్ అడ్వైజర్స్ ముఖ్య సలహాదారులుగా ఎన్నుకున్నారు.సోమవారం మధ్యాహ్నం వారందరినీ సేవా సమితి సభ్యులు వారి వారి ఇళ్లల్లో,కార్యాలయాలకి వెళ్లి వారిని ఘనంగా సన్మానించారు. ముందుగా చిట్యాల సుహాసిని రెడ్డిని హిందీ భాష సేవా సమితి అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మహిళా మండలి సభ్యురాలు పి.మంజూష,చంద్రకళలు సన్మానించగా,చిట్యాల సుహాసిని రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి దంపతులు హిందీ భాషా సేవా సమితి అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులందరినీ శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. ఆ తర్వాత డాక్టర్ నివేదిత వజే దంపతులు పాత బస్టాండ్ ఏరియాలోని వారి ల్యాబ్లో ముందు సేవా సమితి సభ్యులు చీఫ్ అడ్వైజర్స్ సలహా సంఘ సభ్యులుగా ఎన్నికైనందుకు డాక్టర్ ప్రఫుల్ వజేను ఘనంగా సన్మానించగా, నివేదిత వజే దంపతులు సేవా సమితి సభ్యులైన సుకుమార్ పెట్కులే దత్తాత్రేయ ద్రోణాలే, జావేద్ అలీ, అత్తమ్ పవార్ , చంద్రశేఖర్ అంబేకర్, పి .మంజూష ,చంద్రకళ మేడం లను శాలువా శ్రీఫలం ఇచ్చి స్వీట్లు తినిపించి సన్మానించి అభినందనలు తెలిపారు. ఆ తర్వాత ప్రముఖ సాహితీవేత్త పిట్టల వాడ అదిలాబాద్‌కి చెందిన మధు భావల్కర్ ఇంటికి వెళ్లి సేవా సమితి సలహా సంఘం సభ్యులుగా ఎన్నికైనందుకు హిందీ భాషా సేవా సమితి సభ్యులు ఆయన్ని ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత మధుభావల్కర్ కూడా సేవా సమితి సభ్యులకు సన్మానించారు.ఈ సందర్భంగా 16వ తేదీ నాడు జిల్లా స్థాయి హిందీ దినోత్సవ కార్యక్రమాన్ని దిగ్విజయంగా, ఘనంగా నిర్వహించినందుకు కమిటీ సభ్యులందరినీ చిట్యాల సుహాసిని రెడ్డి, నివేదితవజే, డాక్టర్ ప్రఫుల్ వజే , మధు భావలకర్లలు అభినందించారు. రాజభాష హిందీ సేవలు హిందీ ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని హిందీ భాషా ప్రచార ప్రసాదాలు మేము సైతం మీతో కలిసి పని చేస్తామని వారన్నారు.

వర్షవాస్ ముగింపు కార్యక్రమానికి

రాష్ట్ర మంత్రికి ఆహ్వానం

వాంకిడి సెప్టెంబర్ 22,సూర్య మేజర్ న్యూస్

వాంకిడి మండల బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సోమవారం ఉదయం రాష్ట్ర బొగ్గు గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని హైదరాబాద్‌లో కలిసి అక్టోబర్ 7న జేత్వాన్ బుద్ధ విహార్‌లో జరగనున్న వర్షవాస్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు.ఈ విషయాన్ని జిల్లా బౌద్ధ మహాసభ అధ్యక్షులు అశోక్ మహుల్కర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. వాంకిడి మండల బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం తరఫున అధ్యక్షులు దుర్గం దుర్గాజీ, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, ఉపాధ్యక్షులు దుర్గం సునీల్, కార్యదర్శి రోషన్ ఉప్రే, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్ తదితరులు ఈ సందర్భంలో పాల్గొన్నారు.మంత్రిని కలిసిన బృందంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి దుర్గం సిద్ధార్థ, జిల్లా బౌద్ధ మహాసభ అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సునీల్ దోంగ్రే తదితరులు ఉన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి వర్షవాస్ ముగింపు కార్యక్రమానికి హాజరవుతానని హామీ ఇచ్చినట్లు మహుల్కర్ తెలిపారు.

ధర్నా ఫలితంగానే జీఎస్టీ రద్దు

నస్పూర్, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:

ఎల్ఐసి పాలసీల ప్రీమియం పై, ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో చేసిన ధర్నా ఫలితంగానే, ఇప్పుడు జీఎస్టీ పూర్తిగా రద్దు అయిందని ఎల్ఐసి ఏజెంట్లు అన్నారు. ఎల్ఐసి పాలసీల ప్రీమియంపై జిఎస్టి రద్దు అయిందని, సోమవారం మంచిర్యాల ఎల్ఐసి ఆఫీసులో విజయోత్స సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా, మంచిర్యాల్ బ్రాంచ్ ఏజెంట్ల అధ్యక్షులు కే పూర్ణ చందర్, మంచిర్యాల సెక్రటరీ బండి వాసు, మాట్లాడుతూ, భారతదేశంలో అన్ని బ్రాంచ్‌లలో విజయోత్సవ సభలు జరుగుతున్నాయని, ఇది ఎన్నో రోజుల పోరాట ఫలితంగా ఇప్పుడు పూర్తిగా జీఎస్టీ రద్దు అయిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ కె విశ్వేశ్వర్, ఆఫీస్ సిబ్బంది, డెవలప్మెంట్ ఆఫీసర్లు, ఏజెంట్ల యూనియన్ ట్రెజరర్ చుంచు సాగర్, వైస్ ప్రెసిడెంట్ ఆదిరెడ్డి, రౌతు రాజన్న, పోరేటి రాజు మల్లికార్జున యాదవ్ సీనియర్ ఏజెంట్ మిత్రులు పి నరసింహారెడ్డి తిరుపతయ్య యాదవ్ ఎల్ఐసి ఏజెంట్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భీమారం మండల ప్రజలకు చేరువలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

మంచిర్యాల ప్రతినిధి,(భీమారం)సూర్య మేజర్ న్యూస్:

మంచిర్యాల జిల్లాలోని భీమారం మండల ప్రజలకు చేరువలో ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్ మోహన్, మండల తహసీల్దార్ వనజ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ జిల్లా ప్రజల సంక్షేమంలో భాగంగా భీమారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని, ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు అందుబాటులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 15వ ఆర్థిక ప్రణాళికలో 1 కోటి 43 లక్షల రూపాయల నిధులతో పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రజల సౌకర్యార్థం సి.సి. రోడ్లు, మురుగు నీటి వ్యవస్థ నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేసి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. భీమారంలో 15 కోట్ల రూపాయలతో స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో రహదారుల నిర్మాణంలో అవసరమైన అటవీ అనుమతులు పొంది పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్, కోటపల్లి మండలాలలో పంట సాగుకు అవసరమైన 500 టన్నుల యూరియా అదనంగా అందించడం జరుగుతుందని, రైతులు ముందస్తుగా రబీ కోసం కాకుండా అవసరం మేరకు యూరియా వినియోగించుకోవాలని తెలిపారు. రామగుండం ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 10వేల కోట్ల రూపాయలతో ఎరువుల పరిశ్రమను తిరిగి ప్రారంభించడం జరిగిందని,ఆదిలాబాద్,వరంగల్, ఖమ్మం, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలలో అవసరమైన యూరియా సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సింగరేణి సంస్థలో గత సంవత్సరం 4 వేల 800 కోట్ల రూపాయల లాభం రాగా ఈ సంవత్సరం 6వేల340కోట్ల రూపాయలు లాభం వచ్చిందని, రెగ్యులర్ కార్మికులకు 34 శాతం బోనస్, ఒప్పంద కార్మికులకు 5వేల500 రూపాయల బోనస్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మండల ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఇందులో భాగంగా అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సీజనల్ వ్యాధులకు వేగవంతమైన,నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కృషి చేస్తామని,ఇందులో భాగంగా అవసరమైన ఫర్నిచర్, వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు జిల్లాలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలలో నిపుణులైన వైద్యుల ద్వారా ప్రత్యేక వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను బలోపేతం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం మండలంలోని 33 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైద్యులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వస్థ నారి

స్వసక్త పరివార అభియాన్

ఆదిలాబాద్,సెప్టెంబర్22, సూర్య మేజర్ న్యూస్

ఆదిలాబాద్ జిల్లాలో 23 సెప్టెంబర్ 2025 నాడు స్వస్థ నారి స్వసక్త

పరివార కార్యక్రమంలో భాగంగా ప్రజల కోసం ప్రత్యేక నిపుణుల వైద్య శిబిరాలు నిర్వహించబడుతున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం తెలిపారు.ఈ కార్యక్రమాలు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆయా మండలాల్లో నిర్వహిస్తున్న శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు.స్త్రీల ఆరోగ్య సమస్యలు, చిన్నపిల్లల సమస్యలు, కంటి, చర్మ, పళ్ల సమస్యలు, చెవి–ముక్కు–గొంతు వ్యాధులు, నడుము, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు ఈ శిబిరాలను తప్పక ఉపయోగించుకోగలరని పేర్కొన్నారు.

సాయి తేజ అనే విద్యార్థి ఆత్మహత్యకు

కారకులను శిక్షించాలి

: భీమ్లాల్ నాయక్

జన్నారం, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :

హైదరాబాదులోనీ మేడ్చల్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం నాగులకొండ గ్రామానికి చెందిన సాయి తేజ అనే విద్యార్థి ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు అజ్మీర భీమ్లాల్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం భీమ్లాల్ స్థానిక నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో వేధింపులకు గురిచేసి మందు తాగుదామని బలవంత పెట్టి భార్ కి తీసుకెళ్లి దాదాపు పదివేల బిల్లు చేసి మొత్తం చెల్లించాలని సాయి తేజపై ఒత్తిడి చేయడంతో ఆ అవమానం తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. నిందితులను తక్షణమే అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానావత్ రాములు నాయక్, మండల నాయకులు సాయికిరణ్, అజ్మీర రాహుల్ లు పాల్గొన్నారు.

మాలలను అణిచివేస్తున్న ప్రభుత్వం

-మాల మహానాడు సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్

నిర్మల్ ప్రతినిధి సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్.

మాలలను ప్రభుత్వం పూర్తిగా అణచివేసేందుకు కుట్రలు చేస్తుందని మాల మహానాడు సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ అన్నారు. సోమవారం నిర్మల్ ప్రెస్ క్లబ్‌లో మాల మహానాడు సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలపై ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు సరికాదన్నారు. ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ కు విరుద్ధంగా ప్రభుత్వం అమలు చేయడం జరిగిందని మండిపడ్డారు. అంతేకాకుండా టీఎస్ఆర్టీసీ ఉద్యోగ నోటిఫికేషన్‌లో మాల ఉప కులాలకు కేవలం 28 ఉద్యోగులను కేటాయించడం అనేది మాలల ఉద్యోగ అవకాశాలను నీరుగార్చడానికి నిదర్శనమన్నారు. అలాగే రోస్టర్ పాయింట్లలో 22వ రోస్టర్ పాయింట్ మాలలకి కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.ఈ విషయాలపై రాబోవు రోజుల్లో ప్రతి గ్రామంలో తిరిగి మాలలకు జరుగుతున్న అన్యాయాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మాలలపై తీసుకుంటున్న నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంటోల్ల వెంకటస్వామి, జిల్లా నాయకులు ఆకుల రమేష్, సతీష్ ,భూమేష్, సిద్ధార్థ, శ్రీనివాస్ ,రత్నయ్య ,పులి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారుల నిర్మాణంలో నష్టపరిహారం చెల్లింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :

జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా రాష్ట్రంలో భూములు, ఇండ్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం, అటవీ శాఖ అనుమతులపై చర్యలు వకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జాతీయ రహదారులు, అటవీ, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు, అదనపు కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారి, రవాణా, జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో

చేపడుతున్న జాతీయ రహదారులు, గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారుల నిర్మాణంలో ముంపునకు గురవుతున్న భూములు, ఇండ్లు, ఇతర ఆస్తుల వివరాలను సేకరించి వారికి మెరుగైన నష్టపరిహారం అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, అటవీ శాఖ అనుమతులు, కోర్టు కేసులను త్వరగా పరిష్కరించి సంబంధిత యజమానులకు నష్టపరిహారం అందించాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వరరావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్మించిన జాతీయ రహదారి నిర్మాణంలో భూములు, ఇండ్లు, ఇతర ఆస్తులు కోల్పోయిన వారికి నష్టపరిహారం అందించడం జరిగిందని తెలిపారు. కోర్టు పరిధిలో ఉన్న కేసులపై న్యాయస్థానం తీర్పుతో సంబంధిత యజమానులకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో రహదారుల నిర్మాణాలకు అటవీ శాఖ అనుమతుల కొరకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద

చెన్నూర్, సూర్య మేజర్ న్యూస్ :

రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికార యంత్రాంగం సమన్వయంతో చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూరు పట్టణంలో గల శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుపేద ప్రజలకు గూడు కల్పించే ఉద్దేశంతో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు చొప్పున అందించడం జరుగుతుందని, డిసెంబర్ – 2025 తరువాత చెన్నూర్ నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి అర్హత గల లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అర్హత కలిగి ఉండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కానీ వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. విద్యావ్యవస్థను పటిష్టపరిచే చర్యలలో భాగంగా జిల్లాలోని సోమనపల్లి గ్రామంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను 2 కోట్ల 20 లక్షల రూపాయలతో అభివృద్ధి చేయడంతో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డి.ఎం.ఎఫ్.టి./ సి.ఎస్.ఆర్. క్రింద 1 కోటి రూపాయలు మంజూరు చేసి అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. విద్యావ్యవస్థ బలోపేతం చేసే దిశగా దాదాపు 10 వేల మంది నిష్ణాతులైన ఉపాధ్యాయులను భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ఈ విద్య సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గం పరిధిలోని పాత ప్రభుత్వ పాఠశాల భవనాలను గుర్తించి అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూరు పట్టణంలో 6 పడకలుగా ఉన్న దయాలసిస్ సెంటర్ ను 10 పడకలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాలకు 20 లక్షల రూపాయల నుండి 30 లక్షల రూపాయల వరకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, 10 లక్షల రూపాయల పరిమితితో రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం మండలంలోని 78 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ఆసిఫాబాద్ ప్రతినిధి,సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా రిజర్వేషన్ల ప్రక్రియను

త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జెడ్ పి టి సి/ ఎం పి టి సి, సర్పంచ్, వార్డ్ మెంబర్లకు రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టేందుకు విధివిధానాలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థలకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్న తరుణంలో వార్డు సభ్యుల స్థానాలు, సర్పంచ్, ఎం పి టి సి, జెడ్ పి టి సి స్థానాలకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు జనాభాను ప్రామాణికంగా తీసుకోవాలని, 2019లో స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల రిజర్వేషన్లు, 2011 జనాభా, 2024 సంవత్సరంలో ప్రభుత్వం చేపట్టిన వెనుకబడిన తరగతుల గణన ప్రామాణికంలో తీసుకోవాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని సర్పంచ్, వార్డులకు నిబంధనలను పాటించాలని, రిజర్వేషన్ల ప్రక్రియలు ఎలాంటి లోటుపాట్లు జరగకుండా పకడ్బందీగా చేపట్టి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి దిక్షపతి గౌడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లాభాల ప్రకటన కొండను తవ్వి

ఎలుకను పట్టిన చందంగా ఉంది

- లాభాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- లాభాల వాటా కార్మికులకు నిరాశ -

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి

మందమర్రి, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్.

సింగరేణి లాభాల ప్రకటన కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉందని, సింగరేణి సంస్థ సాధించిన లాభాలపై యాజమాన్యం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం వాస్తవ లాభాలు ప్రకటించకుండా ఆర్థిక సంవత్సరం ముగిసి నెలలు గడుస్తున్నప్పటికీ కార్మికులు కార్మిక సంఘాల ఆందోళన పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ముఖ్యమంత్రితో లాభాలు ప్రకటించడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాలు 6394 కోట్లు కాగా అందులో 4034 కోట్లు పక్కనపెట్టి 2360 కోట్లపై 34 శాతం 802.40 కోట్లు కార్మికులకు చెల్లిస్తు న్నామని ప్రకటించడం కార్మికులను మోసగించడమే నని ఆయన యాజమాన్యం, ప్రభుత్వంపై మండి పడ్డారు. కాంట్రాక్ట్ కార్మికులకు గత సంవత్సరంలో ఐదు వేలు చెల్లిస్తే ఈసారి ఐదు వేల ఐదు వందలు చెల్లించడానికి నిర్ణయించారని, లాభాల వాటా చెల్లింపులో పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులకు నిరాశే మిగిల్చారని, వాస్తవ లాభాలు దాచిపెట్టి 6 నెలలుగా కార్మికులను కార్మిక సంఘాలను ఆందోళన బాట పట్టించి చివరకు రాష్ట్ర ప్రభుత్వం జోక్యాన్ని కల్పించి కార్మికులను మరోసారి మోసం చేయడానికి కారణమైన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలను కార్మికులు నిలదీయాలని కోరారు. లాభాల వాటా ప్రకటన సందర్భంగా కార్మికులు ఆశించిన విధంగా మారుపేర్ల సమస్య పరిష్కారం, సొంతింటి పథకం అమలు, రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడ్డ 42 వేల కోట్ల రూపాయలు చెల్లింపు, అలవెన్స్ లపై ఇన్కమ్ టాక్స్ కార్మికులకు తిరిగి చెల్లింపు, దసరా సెలవు అక్టోబర్ 3 న ఇవ్వడానికి అంగీకారం తదితర అంశాలపై పరిష్కారం దొరుకుతుందని ఆశించిన కార్మికుల ఆశలు అడియాసలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల సమస్యల పరిష్కారానికి రాజకీయ జోక్యాన్ని తగ్గించడానికి ఐక్య పోరాటాలే పరిష్కారం అన్న విషయం గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. గత సంవత్సరం లాభాలను పంపిణీ చేయగా మిగిలిన డబ్బులు, ఈ సంవత్సరం మిగిలిన డబ్బులు అసలు ఎటు పోతున్నాయో తెలియని పరిస్థితి ఉందని ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం సింగరేణి లాభాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఐశ్వర్య చిల్డ్రన్ హాస్పిటల్ ను సందర్శించిన

- తాజా మాజీ మున్సిపల్ చైర్మన్

ఖానాపూర్ రూరల్, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:

ఖానాపూర్ పట్టణంలోని ఐశ్వర్య చిల్డ్రన్ హాస్పిటల్ ను సందర్శించిన ఖానాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత అమ్మవారి నవరాత్రుల సందర్భంగా ఐశ్వర్య

చిల్డ్రన్ హాస్పిటల్ వారు ఖానాపూర్ పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు ఉచిత ఓపి సేవలను అందిస్తున్నారని తెలియజేస్తూ అనారోగ్యానికి గురైన ప్రజలు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే చిన్న పిల్లలకు కూడా ఉచితంగా ఓపి సేవలను అందిస్తున్నారని అన్నారు అనంతరం హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు.

శరన్నవరాత్రి వేడుకలు ప్రారంభం

కాగజ్నగర్, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:

కాగజ్నగర్ పట్టణంలోని ఇందిరా మార్కెట్ సమీపంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా సోమవారం మొదటి రోజు ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బాచంపల్లి కమలాకర్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాల త్రిపురసుందరి

అవతారంలో అలంకరించిన అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తులు భారీగా తరలి వచ్చారు. ఆలయ ప్రాంగణం నవరాత్రి శోభతో కళకళలాడగా, మహిళలు, చిన్నారులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని ఉత్సవ వాతావరణాన్ని మరింత అలరించారు. ఆలయ కమిటీ ప్రతినిత్యం విశేష అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించనున్నట్లు తెలిపింది.

ప్రమాద బీమా సౌకర్యం కలిగిన

బ్యాంకులలోకి ఖాతాను మార్చుకోండి

- శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:

శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులు సుమారు 160 మంది వారి యొక్క శాలరీ ఎకౌంటు లను ప్రమాద బీమా సౌకర్యము కలిగిన

బ్యాంకులలో కాకుండా ఇతర బ్యాంకులలో వారి యొక్క శాలరీ ఖాతాను కొనసాగిస్తున్నారని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. దీనివలన ఉద్యోగులకు ఎప్పుడైనా ప్రమాదం జరిగినప్పుడు కలిగే ప్రయోజనాలకు నష్టం వాటిల్లుతుంది. కావున ఎవరైతే శాలరీ ఎకౌంటు ఇతర బ్యాంకులలో కొనసాగిస్తున్నారో వారు వెంటనే వారి శాలరీ ఖాతాను... స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ తదితర బ్యాంకులలో ఏదైనా ఒక బ్యాంకులో తీసుకోవాలని జనరల్ మేనేజర్ కోరారు.

ఘనంగా మలక్ చించోలి లో దుర్గామాత ఊరేగింపు

సారంగాపూర్,సెప్టెంబర్ 23,సూర్య మేజర్ న్యూస్

మండలంలోని మలక్ చించోలి గ్రామంలో గ్రామస్తులంతా కలిసి దుర్గామాతను ఘనంగా ఊరేగింపు నిర్వహించారు.గ్రామంలోని మల్లన్న ఆలయం నుండి గాంధీ విగ్రహం వరకు ఘనంగా ఊరేగింపు నిర్వహించిన అనంతరం ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఊరేగింపు వైభవోపేతంగా సాగింది. ఊరందరూ ఐక్యమత్యంతో గ్రామంలో ఒకే దుర్గ మాతను ఏర్పాటు చేస్తుండడంతో దుర్గామాత పద్ద సందడి వాతావరణం నెలకొంది.

ర్యాగింగ్ భూతానికి గిరిజన విద్యార్థి సాయి తేజ బలి

- నిందితులకు కఠిన శిక్ష పడాలి గిరిజన లంబాడి ఐక్యవేదిక
- అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్

నేరడిగొండ సెప్టెంబర్ 22 సూర్య మేజర్ న్యూస్.

సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేయడం వలన సాయి తేజ అనే విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం లోని వేణునగర్ కు చెందిన సాయి తేజ అనే గిరిజన విద్యార్థి సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ తో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ర్యాగింగ్ చేష్టలకు పాల్పడిన విద్యార్థులకు కఠిన శిక్ష పడాలని అదిలాబాద్ జిల్లా లంబాడి ఐక్యవేదిక అధ్యక్షులు మహేందర్ జాదవ్ డిమాండ్ చేశారు. హైదరాబాదులోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న గిరిజన సాయి తేజ అనే విద్యార్థి సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేసి మందు తాగించాలని ఒత్తిడి చేసి బారుకు తీసుకెళ్లి రూ,10000 పదివేల బిల్లు చేసి బిల్లు మొత్తం కట్టాలని ఒత్తిడి చేశారు. దీంతో సాయి తేజ అనే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనికి యజమాన్యం బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం వెంటనే వారి కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరగని పక్షంలో జిల్లా రాష్ట్రవ్యాప్తంగా గిరిజన లంబాడి ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని మహేందర్ జాదవ్ తెలియజేశారు.

అభివృద్ధి కి ఆమడ దూరంలో తలొడి గ్రామం

కౌటాల 22 సెప్టెంబర్ సూర్య మేజర్ న్యూస్:

మండలంలోని తలోడి గ్రామ పంచాయతీలో పండగల సమయంలో కూడా వీధి దీపాలు లేక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శానిటేషన్,

తడిపొడి చెత్త సేకరణ కోసం ట్రాక్టర్ పంపడం లేదు పంచాయతీ సెక్రటరీ మా గ్రామ పంచాయతీ ను పట్టించు కోవడం లేదు అని సోమవారం గ్రామస్థులు ఏంపిడిఓ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు, అభివృద్ధి కార్యక్రమాలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి సంతోష్, బి శ్రీనివాస్, రమేష్, తిరుపతి, రమేష్ తదితరులు ఉన్నారు.

హరిహర క్షేత్రం లో కొలివుదీరిన అమ్మవారు...

దస్తురాబాద్, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:

మండలంలోని రేపోజీపేట గ్రామంలో గల హరిహర క్షేత్రంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు అమ్మవారు బాలత్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వోద్దవర్తి వంశీకృష్ణాచార్యులు మాట్లాడుతూ, సనాతన సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పండుగలలో శరన్నవరాత్రికి ప్రత్యేక స్థానం ఉందనీ. ఈ ఏడాది సెప్టెంబర్ 22 నుంచి దేశవ్యాప్తంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అయి చెడుపై మంచి గెలిచిన విజయానికి ప్రతీకగా దసరాను చివరి రోజుగా జరుపుకుంటారు కనుక గ్రామ ప్రజలు నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఈ

తొమ్మిది రోజులలో దుర్గాదేవి తొమ్మిది అవతారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. గ్రామ ప్రజలు ప్రతి రోజూ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు, నైవేద్యాలు సమర్పించడం జరుగుతుందనీ తెలియజేశారు.

పిడుగుపాటుకు కొరిటికల్ ఆలయ శిఖరం ధ్వంసం

మామడ, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:

మామడ మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం భారీ

వర్షం కురిసింది. కాగా మండలంలోని కొరిటికల్ గ్రామంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఆలయ గోపురం పై ఉన్న శిఖరం పిడుగుపాటుకు గురైంది. కాగా శిఖరము పూర్తిగా ధ్వంసం కాగా గోపురం స్వల్పంగా పడిపోయింది.

మావలలో ఆర్డిఒ క్వార్టర్స్ కేటాయింపు

మావల, సూర్య మేజర్ న్యూస్:

జిల్లా కేంద్రం లోని కైలాస్ నగర్ ఆర్డీవో క్వార్టర్స్ మావల తహసీల్దార్ కార్యాలయానికి కేటాయించిన సందర్భంగా సోమవారం ఈ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, తహసీల్దార్ వేణుగోపాల్, రెవెన్యు సిబ్బంది తదితరులు ఉన్నారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక

చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం

- జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

నిర్మల్ ప్రతినిధి సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్

ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా గ్రీవెన్స్ డే, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యం, జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి

ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

పాచ్చర గ్రామస్తులకు హైలెట్స్ బల్బులు అందించిన

- ఆడే గజేందర్

నేరడిగొండ సెప్టెంబర్ 22 సూర్య మేజర్ న్యూస్

బోథ్ మండలంలోని పాచ్చర గ్రామస్తులకు ఆడే గజేందర్ హైలెట్స్ బల్బులు అందజేశారు. ప్రతి సంవత్సరము పాచ్చర గ్రామస్తులు దుర్గాదేవి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ సంవత్సరం కూడా భక్తులు నవరాత్రులు జరుపుకునేందుకు చీకటి ఉండటంతో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ ను కలిసి హై లెట్స్ బల్బులు ఇవ్వాలని కోరారు. దీనికి ఆడే గజేందర్ వెంటనే 5 హైలెట్స్ బల్బులను పాచ్చర గ్రామస్తులకు అందజేశారు. గ్రామస్తులు ఆడే గజేందర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే దుర్గామాత నవరాత్రులలో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్. నవీన్ రెడ్డి, యం. గంగారెడ్డి, జి. మనోహర్ రెడ్డి, ప్రవీణ్, యం. ఆశన్న, రాజేశ్వర్, ఏ. రాజేశ్వర్ రెడ్డి, సి. నరేష్ రెడ్డి, కే. గంగారెడ్డి, యం. దశరథ్, నారాయణ, ప్రమోద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సింగరేణిలో లాభాలపైన 34% వాటాను

కార్మికులకు పంపిణీ చేయాలి

- అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:

సింగరేణి కార్మికుల లాభాల వాటాను పంపిణీ చేయుటలో రాష్ట్ర ప్రభుత్వం కుట్ర, తగ్గిన లాభాల వాటా రాష్ట్ర ప్రభుత్వానికి తలొగ్గిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు 2023-2024 ఆర్థిక సంవత్సరానికి గత ప్రభుత్వం కూడా డెవలప్ మెంట్ అని నిధులు మళ్ళించి గోస పడి మోసపోయి అధికారం కోల్పోయిన గత ప్రభుత్వం. గత సంవత్సరం 4701 కోట్లు వాస్తవ లాభాలు ప్రకటించి 33% అనగా 1551.33 కోట్లు పంపిణీ చేయవలసిన లాభాల వాటా, డెవలప్ మెంట్ పేరిట రూ.2289 కోట్లు లాభాల వాటాను మళ్లించిన ప్రభుత్వం కేవలం 2412 కోట్ల పైన 33% పేరిట 796 కోట్లు పంపిణి చేసిన గత ప్రభుత్వం కార్మికులకు లాభాల వాటా పంపిణి జరిగింది 16.93% మాత్రమే పంపిణి జరిగింది అందుకే సింగరేణి వ్యాప్తంగా ఆరు జిల్లాలలో కోల్ కారిడార్ ప్రాంతంలో వున్న సింగరేణి కార్మికులంతా ఆగ్రహం, ఆశాంతితో కన్నెర్ర చేసిన కార్మికులు అధికారం కోల్పోయిన గత ప్రభుత్వం. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంస్థ సాధించిన వాస్తవ లాభాలు 6394 కోట్లు ఇందులో 34% లాభాల వాటా రూ.2173.96 కోట్లు, సింగరేణి కార్మికులకు పంపిణి చేయవలసి ఉండగా రూ. 4034 కోట్లు డెవలప్ మెంట్ అని లాభాల వాటాను దారి మళ్లించిన యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం. రూ. 2360 కోట్ల లాభాల వాటా పంపిణి 34% అని కుట్ర పూరితమైన అంకెల గారడీ చేసిన సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం,తలొగ్గిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు. కేవలం 2360 కోట్ల పైన 34% రూపాయలు 802.4 కోట్ల లాభాల వాటా, కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5500 లెక్కించగా రూ.16.6 కోట్లు మొత్తం రూ.819 కోట్లు పంపిణి కేవలం 12.8 శాతం మాత్రమే కార్మికులకు లాభాలు, అంకెల గారడీతో నట్టేట ముంచిన సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం. సింగరేణి కార్మికుల లాభాల వాటా పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించి 65 మంది ప్రజాప్రతినిధులతో అట్టహాసంగా నిర్వహించి అంకెల గారడితో సింగరేణి కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి ఆర్థిక నష్టం చేసిన ప్రభుత్వం. సింగరేణి కార్మికుల శ్రమ చెమట రక్తం చుక్కలతో సాధించిన లాభాలను పంపిణీ చేయుటలో ఆర్థికంగా నష్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి వాస్తవ లాభాలపైన 34శాతం వాటాను పంపిణీ చేయుటకు ప్రకటన చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ డిమాండ్ చేస్తున్నది.

బతుకమ్మ పండగ వేడుకలలో పాల్గొన్న

డిఆర్డిఎ ఐకెపి ఎపిఎం మాధవి

జైంసా రూరల్,సెప్టెంబర్ 22,సూర్య మేజర్ న్యూస్

జైంసా మండలం కొత్త మాటేగాం గ్రామంలో బతుకమ్మ పండగ వేడుకలను

మహిళలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ ఐకెపి ఎపిఎం మాధవి పాల్గొన్నారు.గ్రామ మహిళలతో కలిసి ఆట పాటలతో బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండగ తెలంగాణ మహిళల ఆత్మ గౌరవానికి ప్రతిక అని కొనియాడారు. వీరితో పాటుగా గ్రామ వివోఏ హన్మండ్లు,గ్రామస్తులు ఉన్నారు.

పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం భారీ నిధులు కేటాయింపు

- ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ ప్రతినిధి సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్

నిర్మల్ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుండి భారీ నిధులు కేటాయించబడ్డాయని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. పట్టణ



అభివృద్ధి పనులకు రూ.15 కోట్లు, మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్ టీ పి ప్లాంట్లు) ఏర్పాటుకు రూ.42 కోట్లు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. పట్టణంలో అంతర్గత నీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, పలు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ నిధులను వినియోగించనున్నట్లు వెల్లడించారు. దసరా ఉత్సవాల అనంతరం అభివృద్ధి పనులు వేగంగా ప్రారంభం కానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణ ప్రజలకు మెరుగైన వసతులు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

మందమర్రి, సూర్య మేజర్ న్యూస్

పువ్వులనే దేవతగా కొలిచి ఆడి పాడే పూల జాతర బతుకమ్మ పండుగను ఆదివారం మహిళలు ఆనందోత్సాహాలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని మహిళలు

ఇంటిల్లిపాది ఉపవాసంతో ఉండి తంగేడు, గునుగు, టేకు, బంతి, చామంతి వంటి తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, గుమ్మడి పూలతో గౌరమ్మను ప్రతిష్టించిన అనంతరం పూజ మందిరాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం వేళ అందంగా తీర్చిన బతుకమ్మలను ఆడపడుచులు ప్రధాన కూడళ్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్ ల వద్ద బతుకమ్మని ప్రతిష్టించి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళల చప్పట్లు బతుకమ్మ పాటలతో పట్టణం మారు మ్రోగింది. అనంతరం సమీపంలోని వాగులు, చెరువులో బతుకమ్మలను సాంప్రదాయబద్దంగా నిమజ్జనం చేశారు.

ఈ నెల 29 న సద్దుల బతుకమ్మ అక్టోబర్ 2న దసరా

వైభవంగా జగన్మాత దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

మందమర్రికి మంచి భవిష్యత్తు .. జిఎం రాధాకృష్ణ

మందమర్రి, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శక్తి స్వరూపిణి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది

రోజుల పండగలో ఒక్కో రోజు ఒక్కో అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. మొదటి రోజున శైలపుత్రి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి భక్తి నిష్ఠలతో ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ఈ విగ్రహ ప్రతిష్ఠ పూజ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ-వాణి దంపతుల చేతుల మీదుగా వేద పండితుల మంత్రాల నడుమ కలశ గణపతి పూజ, పుణ్యవాహచనము, అఖండ దీపారాధన, రక్షాబంధనం గావించి

జగన్మాత విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వేడుకగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞా చార్యులు గోవర్ధనగిరి అనంతాచార్యులు, నరసింహా చార్యులు, కృష్ణకాంతాచార్యులు లు మాట్లాడుతూ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో గత 53 సంవత్సరాలుగా సింగరేణి ఆధ్వర్యంలో స్థానిక భక్తుల సహాయ సహకారాలతో నిరాటంకంగా అమ్మవారి ప్రతిష్టాపన ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, ఆశ్వయుజ నక్షత్ర పాడ్యమి రోజున అమ్మవారి నవరాత్రి మహోత్సవాలు మొదటి రోజు అట్టహాసంగా ప్రారంభించుకున్నామని తెలిపారు. ఆదిపరాశక్తి అపరాజితా మాత అందరినీ అనుగ్రహిస్తూ భక్తులకు ఎటువంటి ఈతి బాధలు లేకుండా భూత, ప్రేత, పిశాచ బాధలు, దృష్టి దోషాలు తొలగిపోవడానికి అమ్మవారి అనుగ్రహం తప్పనిసరిగా ఉండాలని అన్నారు. నేటి నుండి అక్టోబర్ 2 వ తారీఖు విజయదశమి వరకు ఉత్సవాలు కొనసాగుతాయని, 3వ తారీఖున నిమజ్జనం కార్యక్రమం ఉంటుందని తెలిపారు. తిథులు హెచ్చు తగ్గులతో సద్దుల బతుకమ్మకు విజయదశమి పండుగకు రెండు రోజులు ఎడ రావడం జరిగిందని, ఈ నెల 29 న సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకోవాలని, అక్టోబర్ 2 వ తారీఖున దసరా జరుపుకోవాలని స్పష్టం చేశారు.

ఏరియాకు మంచి భవిష్యత్తు

- జిఎం రాధాకృష్ణ

ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ మందమర్రికి మంచి భవిష్యత్తు ఉందని, కేకే ఓసిలో ఇంకా 13 సంవత్సరాలకు సరిపడ బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని, త్వరలో ఆర్కెపి ఓసి మరల ప్రారంభం కానుందని దీంతో 18 సంవత్సరాల భవిష్యత్తు ఉందని, అలాగే ఏరియాలో శ్రావణ్ పల్లి ప్రారంభం కానుందని, కాసిపేటలో రెండు గనులు నడుస్తున్నాయని మొత్తంగా మందమర్రి ఏరియాకు మంచి భవిష్యత్తు ఉందని, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని కోరారు. జగన్మాత మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు భీకరంగా యుద్ధం చేసి ఆ రాక్షసుడిని వధించి దుర్గాదేవి విజయం సాధించిన సందర్భంగా 10 రోజుల పాటు సంతోషంగా ప్రజలంతా దుర్గా దేవి పూజ, దసరా పండుగ జరుపుకుంటున్నామని అన్నారు.

అలాగే దసరా రోజున సింగరేణి పాఠశాల మైదానంలో సింగరేణి సౌజన్యంతో జరిగే రామ్ లీలా కార్యక్రమంలో పట్టణ పరిసర ప్రాంత ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మాజీ జెడ్పీ ఛైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, విగ్రహ దాత శ్రీకాంత్ రెడ్డి, దుర్గా పూజ నిర్వాహక కమిటీ సభ్యులు, సింగరేణి అధికారులు, కార్మికులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ కు సత్కారం

మందమర్రి, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్

జిల్లా టాస్క్ ఫోర్స్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన మిడివెల్లి వెంకటేష్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా పొన్నారం గ్రామపంచాయతీ గ్రామస్థులు, ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. సోమవారం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఘనంగా సన్మానించారు. 2016 నుండి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో జిల్లా టాస్క్ ఫోర్స్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించిన వెంకటేష్ పదోన్నతి పొంది బెల్లంపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న వెంకటేష్‌ను టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. పొనారం గ్రామానికి చెందిన వెంకటేష్ ఎక్సైజ్ కానిస్టేబుల్ గా విధుల్లో చేరి అంచెలంచెలుగా జరిగి కానిస్టేబుల్గా పదవి పొందడం గ్రామానికి గర్వకారణమని, రానున్న రోజుల్లో మరిన్ని పదును పదోన్నతులు పొంది గ్రామానికి డిపార్ట్మెంట్ కు పేరు తీసుకురావాలని గ్రామస్తులు కోరారు. పదోన్నతి పొందిన వెంకటేష్ ను వాల రవీందర్ రావు, సంకే శ్రీనివాస్, మాస్ సంతోష్, పెంచాల మధు, పెంచల రాజు, పెంచాల రాజలింగు, గడ్డం శ్రీనివాస్, సిరిమల్ల శ్రీనివాస్, పెంచాల రంజిత్, దొంధ సంపత్, ఈద లింగయ్య, గ్రామస్తులు అభినందించి శాలువాతో సత్కరించారు.